నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
31 జూలై 2024
పేజీలు 8

నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# రైల్వేలో కొలువుల మేళా



## మొత్తం ఖాళీలు 7951

మీరు డిప్లొమా పాస్ అయ్యారా? ఇంజినీరింగ్ లేదా డిగ్రీ ఉత్తీర్ణులై మంచి ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్నారా? అయితే ఈ నోటిఫికేషన్ మీ కోసమే. రైల్వే మంత్రిత్వశాఖ ఇటీవల విడుదల చేసిన జేఈ, కెమికల్ సూపర్‌వైజర్ తదితర పోస్టుల వివరాలు సంక్షిప్తంగా....

### ఆర్ఆర్‌బీల్లో....

దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రీజియన్లలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులను భర్తీ చేయడానికి సెంట్రలైజ్డ్ ఎంప్లాయ్‌మెంట్ నోటీస్ (సీఈఎన్)-03/2024ను రైల్వే మంత్రిత్వశాఖ విడుదల చేసింది.

- మొత్తం ఖాళీలు: 7951
- సికింద్రాబాద్ రీజియన్‌లో 590 ఖాళీలు ఉన్నాయి.
- **పోస్టులు:** కెమికల్ సూపర్‌వైజర్/రీసెర్చ్ అండ్ మెటలర్జికల్ సూపర్‌వైజర్/రీసెర్చ్, జేఈ, డిపో మెటీరియల్ సూపరింటెండెంట్, కెమికల్ అండ్ మెటలర్జికల్ అసిస్టెంట్
- **పేస్కేల్స్:** జేఈ, డిపో మెటీరియల్ సూపరింటెండెంట్ పోస్టులకు లెవల్ 6 ప్రకారం ప్రారంభ వేతనం రూ.35,400 వస్తుంది. ఇతర అలవెన్స్‌లు తదితరాలు ఉంటాయి. కెమికల్ సూపర్‌వైజర్ పోస్టులకు లెవల్ 7 ప్రకారం ప్రారంభ వేతనం రూ.44,900/-

**ఎవరు అర్హులు?**

- కెమికల్ అండ్ మెటలర్జికల్ సూపర్ వైజర్ పోస్టులకు కెమికల్ టెక్నాలజీ లేదా తత్సమాన కోర్సులో డిగ్రీ ఉత్తీర్ణులు. లేదా మెటలర్జికల్ ఇంజినీరింగ్ లేదా డిగ్రీ ఉత్తీర్ణత.
- జూనియర్ ఇంజినీర్ పోస్టుకు మెకానికల్/ఎలక్ట్రికల్ లేదా ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్, ఐటీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ లేదా కమ్యూనికేషన్ ఇంజినీరింగ్‌లో మూడేండ్ల డిప్లొమా ఉత్తీర్ణత. డిపో మెటీరియల్ సూపరింటెండెంట్ పోస్టుకు ఏదైనా విభాగంలో మూడేండ్ల డిప్లొమా ఇంజినీరింగ్ ఉత్తీర్ణత.
- **వయస్సు:** 2025, జనవరి 1 నాటికి 18- 36 ఏండ్ల మధ్య ఉండాలి.
- ఎస్సీ, ఎస్టీలకు ఐదేండ్లు, ఓబీసీలకు మూడేండ్లు, దివ్యాంగులకు 10-15 ఏండ్లు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

### ఆర్ఆర్‌బీ రీజియన్లు

అహ్మదాబాద్, అజ్మీర్, బెంగళూరు, భోపాల్, భువనేశ్వర్, బిలాస్‌పూర్, చండీగఢ్, చెన్నై, గువాహటి, గోరఖ్‌పూర్, జమ్ము&శ్రీనగర్, కోల్‌కతా, మాల్డా, ముంబై, ముజఫర్‌పూర్, పట్నా, ప్రయాగ్‌రాజ్, రాంచీ, సికింద్రాబాద్, సిలిగురి, తిరువనంతపురం

### ఎంపిక విధానం

స్టేజ్-1లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ-1), స్టేజ్-2లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్-2, డాక్యుమెంటేషన్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ సీబీటీలో మ్యాథ్స్, జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్, జనరల్ అవేర్‌నెస్ నుంచి ప్రశ్నలు ఇస్తారు. మొత్తం 100 మార్కులకు పరీక్ష ఉంటుంది. పరీక్ష కాలవ్యవధి 90 నిమిషాలు

### సీబీటీ-2

ఈ పరీక్షలో జనరల్ అవేర్‌నెస్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బేసిక్స్ ఆఫ్ కంప్యూటర్స్ అండ్ అప్లికేషన్స్, బేసిక్స్ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ అండ్ పొల్యూషన్ కంట్రోల్, టెక్నికల్ ఎబిలిటీస్ నుంచి ప్రశ్నలు ఇస్తారు. మొత్తం 150 ప్రశ్నలు. పరీక్ష కాలవ్యవధి రెండు గంటలు

### ముఖ్యతేదీలు

AUGUST 29

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** ఆగస్టు 29
**వెబ్‌సైట్:** https://indianrailways.gov.in